వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్వహించిన బహిరంగ సభకు భారీగా హాజరైన ప్రజలు

నారాయణపేట జిల్లా కోస్గిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి బుధవారం మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ర్యాలీగా వస్తున్న మంత్రి హరీశ్‌రావు

కృష్ణా ట్రిబ్యునల్.. కేసీఆర్ విజయం

- ఇక ప్రాజెక్టుల వారీగా నికర జలాలు కేటాయించాల్సిందే
- ఎన్నికల వేళ తొమ్మిదిన్నరేండ్ల తర్వాత నిద్రలేచిన కేంద్రం
- దేవరకద్ర సభలో మంత్రి హరీశ్



వనపర్తి జిల్లా మదనాపురం మండలకేంద్రంలో డబుల్‌బెడ్రూం ఇండ్లను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు, చిత్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కృష్ణా జలాల్లో నీటి పంపిణీ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయం ముఖ్యమంత్రి కేసీఆర్ విజయమని, బీఆర్ఎస్ విజయమని, ఉద్యమ విజయమని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గంలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. కృష్ణా జలాల్లో వాటా కోసం పదేండ్ల నుంచి కొట్లాడుతున్నామని, తెలంగాణ వచ్చిన నెలకే కేసీఆర్ ఢిల్లీకి పోయి జలాలను పంపిణీ చేయాలని, సెక్షన్-3 కింద ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కోరారని గుర్తు చేశారు. అప్పుడు కుంభకర్ణుడిలా నిద్రపోయిన కేంద్రం తొమ్మిదిన్నరేండ్ల తర్వాత నిద్రలేచి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. ఏదైనా రాష్ట్రం ట్రిబ్యునల్ వేయమని అడిగితే ఏడాదిలోగా సమస్యను పరిష్కరించడమో, ట్రిబ్యునల్ వేయడమో చేయాలని చట్టం చెప్పిందని గుర్తు చేశారు.

మహబూబ్‌నగర్‌కు ఎక్కువ జలాలు దక్కాలి

కృష్ణా జలాల కోసం సుప్రీంకోర్టులో కేసు వేస్తే విత్‌డ్రా చేసుకుంటే ట్రిబ్యునల్ వేస్తామని కేంద్రం చెప్పిందని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. వాళ్ల మాటలు నమ్మి విత్‌డ్రా చేసుకుంటే ఏడాదిన్నర తర్వాత ట్రిబ్యునల్ నిర్ణయం తీసుకున్నారని, ఏది ఏమైనా ఇది తెలంగాణకు గొప్ప విజయమని సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి దాకా కృష్ణానది నీళ్లన్నీ ఆంధ్రాకు పోయాయని, కృష్ణా నదికి పరీవాహక జిల్లా అయిన మహబూబ్‌నగర్‌కు ఎక్కువ జలాలు దక్కాలని స్పష్టం చేశారు. తెలంగాణ తెచ్చుకున్నదే మన వాటా మనం తీసుకునేందుకని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో పాలమూరు ప్రాజెక్టు కట్టారని, ప్రాజెక్టుల వారీగా నీళ్లు కేటాయిస్తే రేపు కల్వకుర్తి ఎత్తిపోతలకు నికర జలాలు వస్తాయని వివరించారు. పాలమూరులోని ఒక్కో గుంటకు కృష్ణా జలాలు తెచ్చుకుని ఈ ప్రాంతం రెండు పంటలు పండే కోనసీమలా మారుతుందని పేర్కొన్నారు. నాడు పాలమూరు అంటే వలసల జిల్లా.. కరువు జిల్లా అని, అది కాంగ్రెస్సోళ్ల పుణ్యమని ఎద్దేవా చేశారు. నేడు నేడు కేసీఆర్ జమానాలో పాలమూరంటే ఆకుపచ్చని పసిడి పంటలు పండే జిల్లాగా మారిపోయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి జైలుకే

- ఓటుకు నోటు కేసులో రేవంత్ విచారణకు సుప్రీం ఓకే చెప్పింది
- బీజేపీ లేవదు.. కాంగ్రెస్ గెలవదు
- కాంగ్రెస్ మాట విని ఓటేస్తే గోసపడతాం
- కర్ణాటకలో రూ. 600 పింఛన్.. మూడు రోజులకు ఓసారి నీళ్లు
- కోస్గి ప్రగతి నివేదన సభలో మంత్రి హరీశ్‌రావు

వికారాబాద్, అక్టోబర్ 4, (నమస్తే తెలంగాణ): ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చిందని, ఇవాళ కాకపోతే రేపైనా విచారణ జరుగుతుందని, ఆయన జైలుకు వెళ్లడం ఖాయమని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు తేల్చి చెప్పారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి 50 పడకల సర్కారు దవాఖానను ప్రారంభించడంతో పాటు అంబేద్కర్ భవన్, ముదిరాజ్ భవన్‌లకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోస్గిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరేనని చెబుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ లేచేది లేదు, కాంగ్రెస్ గెలిచేది లేదని జోస్యం చెప్పారు. గెలిచేది.. వచ్చేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి కింద పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ. సాయం చేస్తున్నామని తెలిపారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని, ఆలోచించి ఓటేయకుంటే గోసపడతారని హెచ్చరించారు. ప్రభుత్వ దవాఖానల్లో పైసా ఖర్చు లేకుండా కాన్పు చేయడంతోపాటు తల్లీబిడ్డలను సురక్షితంగా ఇంటికి పంపిస్తున్నట్టు పేర్కొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ ఇస్తున్నది రూ. 600

తాము అధికారంలోకి వస్తే రూ. 4 వేల పింఛన్ ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ.. కర్ణాటకలో రూ.600 పింఛన్, మూడు రోజులకు ఒకసారి తాగునీరు ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. రేవంత్ చెబుతున్నట్టు మూడు గంటల కరెంటు కావాలంటే కాంగ్రెస్‌కు, 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈసారి కోస్గిని రెవెన్యూ డివిజన్ చేయడంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో ప్రతి ఎకరాలో సాగునీరు పారిస్తామని భరోసానిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని, ఎస్టీలకు విద్య, ఉద్యోగావకాశాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని, పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.

బీఆర్ఎస్‌కు పోటీ లేదు

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి పోటీ అన్నదే లేదని రాష్ట్ర గనులు, భూగర్భవనరులశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, బీజేపీ ఉనికిని కోల్పోయిందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు, బీసీ బంధు, గొర్రెల పంపిణీ, కల్యాణలక్ష్మి తదితర పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని, కొడంగల్ ఎమ్మెల్యేగా నరేందర్‌రెడ్డి రెండోసారి గెలవడం ఖాయమని మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీఎస్ఎండీసీ కార్పొరేషన్ వైస్‌చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా వైద్యరంగానికి కొత్త ఊపిరి

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): సిద్దిపేటలో నిర్మించిన 1000 పడకల ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ దవాఖాన జిల్లా వైద్యరంగానికి నూతన ఊపిరులు ఊదుతుందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గురువారం దవాఖానను ప్రారంభించనున్న సందర్భంగా బుధవారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఆనందాన్ని పంచుకున్నారు. 'తెలంగాణలో సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో తెల్లకోటు విప్లవం కొనసాగుతున్నది. సిద్దిపేటలో వెయ్యి పడకల ప్రభుత్వ దవాఖాన నిర్మాణం పూర్తయింది. ఇది జిల్లా వైద్యరంగానికి కొత్త ఊపిరి ఇవ్వనుంది. అత్యాధునిక వైద్యపరికరాలతో, అత్యుత్తమ వైద్యసేవలు అందించగలిగే ఈ దవాఖానను గురువారం నేను ప్రారంభించబోతున్నందుకు సంతోషంగా ఉన్నది. ప్రాథమిక వైద్యం నుంచి క్లిష్టమైన సర్జరీల దాకా ఇక్కడ చికిత్స ఉచితంగా దొరుకుతుంది. ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా ఏర్పాటైన ఈ దవాఖాన ఆరోగ్య సిద్దిపేటను సాకారం చేస్తుంది' అని మంత్రి పేర్కొన్నారు.

జాకీపెట్టినా బీజేపీ లేవదు

- మోదీది ఢిల్లీలో ఒకమాట.. ఇక్కడో మాట
- మేం ఎవరికీ బీ టీం కాదు.. మాది తెలంగాణ టీం
- 16న శుభవార్త వినడానికి సిద్ధంగా ఉండండి: మంత్రి హరీశ్‌రావు

నారాయణపేట జిల్లా మక్తల్‌లోని ప్రగతి నివేదన సభలో మంత్రి హరీశ్‌రావుకు గొర్రెపిల్లను బహూకరిస్తున్న నాయకులు. చిత్రంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మహబూబ్‌నగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రధానమంత్రి నరేంద్రమోదీది ఢిల్లీలో ఒకమాట.. ఇక్కడోమాట అని మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫైరయ్యారు. బుధవారం నారాయణపేట, వనపర్తి జిల్లాల్లోని కోస్గి, మక్తల్, కొత్తకోట, మదనాపురంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. మూడు బహిరంగ సభల్లో మాట్లాడారు. నిన్న నిజామాబాద్ వచ్చిన మోదీ నీతులు చెప్పే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఆయన పూటకో మాట.. రాష్ట్రానికో మాట మాట్లాడుతుంటాడని విమర్శించారు. పార్లమెంట్‌లో మాట్లాడి మన అద్భుతంగా పనిచేస్తున్నడాని, కేసీఆర్ ఎప్పుడు అడిగినా నీళ్ల గురించి, ప్రాజెక్టుల గురించి, కరెంట్ గురించి అడుగుతాడని, మంచిగా మాట్లాడతాడు, అభివృద్ధి గురించి మాట్లాడతాడని చెప్పారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ నాయకుడు వస్తే కేసుల గురించి మాట్లాడతాడని.. కేసీఆర్ మాత్రం అభివృద్ధి గురించి మాట్లాడతారని పార్లమెంటులో చెప్పారని పేర్కొన్నారు. పార్లమెంటులో ఒకమాట, బయట మరోమాట చెబుతాడని విరుచుకుపడ్డారు.

మరి వాళ్లెవరు?

తెలంగాణకు వచ్చి కుటుంబ పాలన అంటాడని, కర్ణాటకలో దేవగౌడ పార్టీతో పొత్తు పెట్టుకున్న ప్రధాని అక్కడేం చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రధాని క్యాబినెట్‌లో ఉన్న జ్యోతిరాధిత్య సింధియా ఎవరు? నారాయణ్‌రాణే ఎవరు? అనురాగ్ ఠాకూర్ ఎవరు? పీయూష్ గోయల్ ఎవరు? దీనికి సమాధానం చెప్తారా.. అని నిలదీశారు. మీవ్వు చేస్తే ఒప్పు, మేం చేస్తే తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తాము ప్రజల ఓట్లతో గెలిచి వచ్చామని, నామినేటెడ్ ద్వారా రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రధాని స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలని హితవు పలికారు. రేపు ఎన్నికలు వస్తున్నాయి కదా అని రాజకీయాలు మాట్లాడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ డబులింజన్ పాలన ఉన్న మహారాష్ట్రాలోని నాందేడ్ ఆసుపత్రిలో రెండు రోజుల్లో 30 మంది పసిపిల్లలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ గెలిస్తే మోటార్లకు మీటర్లు పెడుతుందని హెచ్చరించారు. రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఎమ్మెల్యే రామ్మోహన్ జీవితం ధన్యమైందని పేర్కొన్నారు. మళ్లీ గెలిపిస్తే మరింత గెలిచి చూపిస్తామని తెలిపారు.

ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అయ్యేలా మ్యానిఫెస్టో

16న వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని, అక్కడ సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటిస్తారని, ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అయ్యేలా ఉంటుందని, ఈ శుభవార్త వినడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. కేసీఆర్ బీజేపీకో, కాంగ్రెస్‌కో బీ-టీం కాదని, తమది ప్రజల టీం అని, తెలంగాణ టీం అని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదతరులు పాల్గొనారు.

బీసీ విద్యార్థులకు 'స్వదేశీ విద్యానిధి'

- 2023-24 నుంచే అమలు
- దేశవ్యాప్తంగా టాప్-200 విద్యాసంస్థలకు వర్తింపు
- ఏటా గరిష్ఠంగా 2 లక్షల చొప్పున ఫీజు రీయింబర్స్‌మెంట్
- సుమారు 10 వేల మందికి లబ్ధి.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతల వెల్లువ

హైదరాబాద్, అక్టోబర్4 (నమస్తే తెలంగాణ): ఇతర రాష్ట్రాల్లో చదువుకునే తెలంగాణ బీసీ విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఇటీవల ప్రకటించిన బీసీ విద్యార్థుల 'స్వదేశీ విద్యానిధి' పథకాన్ని 2023-24 విద్యాసంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా 200కు పైగా విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన ప్రతిభావంతులైన బీసీ విద్యార్థుల ఫీజును ప్రభుత్వమే చెల్లించనున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఐఐటీ, ఐఐఎం, ఏఐఐఎంఎస్, నిట్, బిట్స్ తదితర ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తున్నది. అదే తరహాలో దేశంలోని అలాంటి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బీసీ, ఈబీసీ విద్యార్థులకూ ట్యూషన్ ఫీజు చెల్లించాలని ఇటీవలే నిర్ణయిం యించిన ప్రభుత్వం దాని అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది కేంద్ర విద్యాశాఖ రూపొందించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్‌లో స్థానం పొందిన టాప్-200 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఇది వర్తించనున్నదని తెలిపింది. ఆయా విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న ఒక్కో బీసీ విద్యార్థికి ఏడాదికి గరిష్ఠంగా రూ.2 లక్షల ఫీజు చొప్పున, సంబంధిత కోర్సు ముగిసేవరకూ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

బీసీ సంఘాల, విద్యార్థుల హర్షాతిరేకం

బీసీ విద్యార్థుల 'స్వదేశీ విద్యానిధి' పథకం అమలు చేయాలన్న ప్రభుత్వం నిర్ణయంతో ప్రతి ఏటా రాష్ట్రానికి చెందిన సుమారు 5 వేల నుంచి 10 వేల మంది బీసీ విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశమున్నది. ఆ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు వివిధ బీసీ సంఘాల నేతలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేయడంతోపాటు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది బీసీ బిడ్డలకు ఉన్నత విద్యావకాశాలు దక్కనున్నాయని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ఓ స్కీం.. రేపు రా!

మొదటిపేజీ తరువాయి...

అమలుచేసేందుకు అప్పటికే ఉన్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కిస్తున్నది. అయినా నిధులు సరిపోక ప్రజలపై పన్నుల భారం మోపుతున్నది. దీంతో ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతున్నది. సాక్షాత్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే 5 గ్యారెంటీ పథకాలపై తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఈ పథకాలవల్ల ఇతర అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఎక్కడివక్కడే నిలిచిపోయాయని అంటున్నారు. నియోజకవర్గాలకు వెళ్తే పాత పథకాలను ఎందుకు ఆపారని ప్రజలు నిలదీస్తున్నారని, ముందూ వెనుకా ఆలోచించకుండా ఇచ్చిన హామీలతో పరిస్థితులు అల్లకల్లోలంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

నిండుకున్న ఖజానా

ఐదు పథకాలను అమలుచేయాలని ఒకవైపు ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరుగుతుండటంతో కాంగ్రెస్ సర్కారు ఏం చేయాలో తోచని స్థితిలో పడిపోయింది. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవటంతో అప్పటికే కొనసాగుతున్న పథకాలను క్రమంగా అటకెక్కించటం మొదలుపెట్టింది. అయినా, నిధులు సరిపోవని అర్థం కావటంతో దాదాపు అన్నిరంగాలపై పన్నుల భారం మోపేందుకు సిద్ధమైంది. ఇంతచేసి కొత్త పథకాలనైనా సంపూర్ణంగా అమలుచేస్తున్నదా అంటే అదీలేదు. అధికారం చేపట్టగానే అన్నభాగ్య పథకం ప్రారంభిస్తున్నామని హడావిడి చేసింది. అంతలోనే బియ్యం దొరకటంలేదని, కేంద్రం బియ్యం ఇవ్వటంలేదని దొంగ ఏడుపులు ఏడుస్తూ ఆ పథకాన్ని దాదాపు గంగలో కలిపేసింది. బియ్యానికి బదులు డబ్బులు ఇస్తామని ప్రకటించింది. కానీ, అందులో ఓ మెలికపెట్టింది. గతంలో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసిన బియ్యానికి కిలోకు ఎంత ధర ఉండేదో అంతే ఇస్తామని చెప్పింది. దీంతో ప్రజలు ఖంగుతిన్నారు. ఈ లెక్కన ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో రెండు కిలోల బియ్యం కూడా రావు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ డబ్బులైనా సరిగ్గా ఇస్తున్నదా అంటే అదీలేదు. శక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించటంతో కర్ణాటక ఆర్టీసీ దివాళా తీసే పరిస్థితికి వచ్చింది. డీజిల్‌కు కూడా డబ్బులు లేక అనేక మార్గాల్లో బస్సులను నడపటమే నిలిపేశారని వార్తలు వస్తున్నాయి. బస్సులే లేనప్పుడు ఈ పథకం ఉంటే ఏంత? లేకుంటే ఎంత అని మహిళలు మండిపడుతున్నారు. మరోవైపు ఈ పథకంవల్ల తమ వృత్తులు దివాళా తీశాయని, తినటానికి తిండి కూడా దొరకటం లేదని ఆటో, ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లు ఆందోళనకు దిగుతున్నారు. ఇక, మిగతా పథకాల అమలుతో ఖజానా పూర్తిగా దివాళా తీసింది.

ఆగ్రహావేశాలు

కర్ణాటక ప్రభుత్వ తీరుపై ప్రజలతోపాటు సొంత పార్టీ నేతల్లోనే ఆగ్రహావేశాలు పెల్లుబికుతున్నాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను వారి నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి ప్రజలు అడుగుతున్నారు. దీంతో వారంతా వెళ్లి ఇటీవల సీఎం సిద్ధరామయ్యకు మొరపెట్టుకొన్నారు. ఖజానాలో డబ్బులేదని, ఐదు గ్యారెంటీలు తప్ప ఇప్పటికిప్పుడు ఇతర పనులకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేమని సీఎం చేతులెత్తేశారని సమాచారం. దీంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కొందరు ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. 5 గ్యారెంటీలు తమ కొంప ముంచాయని తిప్తూరు ఎమ్మెల్యే శడాక్షరి అన్నారు. ప్రభుత్వం నుంచి ఎవరు ఏ సాయం అడిగినా చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కుర్చీలు, బెంచీలు ఏర్పాటుచేయటానికి డబ్బు అడిగినా సీఎం స్పందించలేదని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ అయితే సొంత ప్రభుత్వంపైనే శాపనార్థాలు పెట్టారు. 5 గ్యారెంటీలవల్ల ఖజానా ఖాళీ అయ్యిందని, ఈ పథకాలు అవసరమా? అని ప్రశ్నించారు. పథకాల అమలుకోసం తమ ప్రభుత్వం పేదల నుంచి మద్యం అమ్మకాల ద్వారా డబ్బులు గుంజుతున్నదని ఆరోపించారు. వీరేకాదు.. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలందరి పరిస్థితి ఇలాగే ఉన్నది. ఏది అడిగినా 'ఇప్పుడు కాదు.. వచ్చే ఏడాది బడ్జెట్‌లో చూద్దాం' అని దాటవేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

మోయలేని భారం

అధికారం పరమావధిగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీ పథకాలను ప్రకటించింది. గృహలక్ష్మి (కుటుంబంలో ప్రతి మహిళా పెద్దకు నెలకు రూ.2000), గృహజ్యోతి (ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు), యువనిధి (డిగ్రీ పాసైన యువతకు నెలకు రూ.3000 భృతి, డిప్లొమా ఉన్నవారికి నెలకు రూ.1500), అన్నభాగ్య (ప్రతి వ్యక్తికి నెలకు 10 కిలోల ఉచిత బియ్యం), శక్తి (ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత ప్రయాణం) పథకాలను అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే అర్థమైంది అసలు కథ. ఈ 5 పథకాలను అమలుచేయాలంటే ఏటా ఏకంగా రూ.52 వేలకోట్లు అవసరమని స్వయంగా సిద్ధరామయ్యే ప్రకటించారు. ఇక అక్కడ మొదలైంది నాటకం.

సీఎం కేసీఆర్.. బీసీల విద్యాప్రదాత

సీఎం కేసీఆర్ తొలి నుంచి బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నారు. బీసీల విద్యాప్రదాతగా నిలిచారు. ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను కేసీఆర్ నెరవేరుస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని బీసీ విద్యార్థులు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ఫీజు చెల్లించే పథకం తేవడమే అందుకు నిదర్శనం. నేడు ఎంతో మంది పేద విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశయాలు, కలలు నెరవేర్చుకునే అవకాశం లభించింది. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా బీసీల విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది.

- గంగుల కమలాకర్, బీసీ సంక్షేమశాఖ మంత్రి

కేసీఆర్‌కు బీసీ సమాజం రుణపడి ఉంది..

బీసీ బిడ్డల కలల సాకారానికి అన్నివిధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుంది. స్వదేశీ విద్యానిధి పథకానికి రూపకల్పన చేయడం చరిత్రాత్మకం. ఈ పథకం ద్వారా వేలాది మంది బీసీ విద్యార్థులు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించే గొప్ప అవకాశం దక్కుతుంది. బడుగు, బలహీనవర్గాలపై సీఎం కేసీఆర్ చాటుతున్న గొప్ప ప్రేమకు, ఆదరణకు ఇది నిదర్శనం. బీసీల పక్షాన, బీసీ విద్యార్థుల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు.

- దుండ్ర కుమారస్వామి, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు

సూపర్ న్యూమరరీ సీట్లకు సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, అక్టోబర్4 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన సీపీజీఈటీ - 2023 సూపర్ న్యూమరరీ సీట్లకు సర్టిఫెట్ వెరిఫికేషన్ ఓయూలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ నుంచి ఇది జరుగుతుందని పేర్కొన్నారు.

ESTD:2004 SRIKRUPA COLLEGE CODE KRUPA
INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
(Non-Minority Institution) (Affiliated to Osmania University, Approved by PCI, New Delhi)
ADMISSION NOTIFICAITON FOR PHARM.D (DOCTOR OF PHARMACY)
SPOT and CATEGORY-B

Course Offered	Approved Intake	Seats Under Category	Tuition Fee Per Year (Rs.)	Cost of Application form (Rs.)
Pharm D	30	21 (Spot) 09 (Category-B)	68000/-	500/-

Seats are available in Pharm.D Course due to late inclusion in Counselling. Spot admissions will be made on 06-10-2023 Friday, in the College Campus. Interested Students are advised to report before 11.00 am along with original certficates, tution fee (Rs. 68,000/-) and other fee in the form of DD drawn in favour of the College, Admissions will be made as per the guidelines issued by the convener.
Vill: Velikatta, Jangoan X Road, Duddeda, Mdl: Kondapaka, Dist: Siddipet, Telangana-502277. Cell: 9866654975/9866654966/9866686758
Secretary